### పెద్దల సబ్బాతుబడి పాఠములు

# దేవుని కొరకు స్నేహితులను సిద్ధపరచుట

## దేవుని యొక్క సువార్త పరిచర్యను సంతోషముతో పంచుకొనుట

### మూడవ త్రిమాసం



### జూలై, ఆగష్టు, సెప్టెంబరు - 2020


గ్రంథకర్త :

**మార్కు ఫిన్లే**

అనువాదం :

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


1. సాక్ష్యము ఎందుకివ్వాలి? ................................................ జూన్ 27- జూలై 3

2. సంతోషకరమైన సాక్ష్యములు .......................................................జూలై 4-10

3. యేసు యొక్క నేత్రముల ద్వారా ప్రజలను చూచుట ................ జూలై 11-17

4. ప్రార్థనాశక్తి - ఇతరుల కొరకు విజ్ఞాపన చేయుట ........................జూలై 18-24

5. ఆత్మ యొక్క అధికారముతో సాక్ష్యమిచ్చుట ............................జూలై 25-31

6. అపరిమిత అవకాశములు .......................................................... ఆగస్టు 1-7

7. దేవుని వాక్యమును పంచుకొనుట ...............................................ఆగస్టు 8-14

8. యేసువలె సువార్త పరిచర్య చేయుట .................................. ఆగస్టు 15-21

9. వశము చేసుకొనెడు ఒక తీరును అభివృద్ధి చేసుకొనుట .......... ఆగస్టు 22-28

10. ఉత్తేజ భరితముగా కలిసి పని చేయుట ..................ఆగస్టు 29-సెప్టెంబరు 4

11. యేసు యొక్క చరిత్రను పంచుకొనుట ..............................సెప్టెంబరు 5-11

12. పంచుకొనుటకు యోగ్యత గల ఒక వర్తమానము ............సెప్టెంబరు 12-18

13. విశ్వాసముతో ఒక అడుగు ముందుకు ............................. సెప్టెంబరు 19-25

ఎడ్వంటిస్టు విశ్వాసుల ప్రార్థనా పిలుపు.........................................................120


(శుభవార్త ఛానల్‌లో దైవజనుల వర్తమానముల సమయములు)

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **క్లిఫర్డు ఆర్ గోల్డు స్టెయిన్** |
| సహాయ సంపాదకుడు | : | **సొరయ హూమయూని** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టిసన్** |
| పసిఫిక్ ప్రెస్ కో ఆర్డినేటర్ | : | **ట్రిసియావెగ్** |


పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.

సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వెంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ........................................................ పాస్టరు ..............................................

## ఉపోద్ఘాతం : దేవుని కొరకు స్నేహితులను సిద్ధపరచుట
## దేవుని యొక్క సువార్త పరిచర్యను సంతోషముతో పంచుకొనుట

ఒక ఆలోచనను అవగాహన చేసుకున్నట్లయితే మన జీవితాలలో అది ఒక గంభీరమైన వ్యత్యాసమును తీసుకొని వస్తుందనే విషయాన్ని మనము అనేక సమయాలలో గ్రహించియుండవచ్చును. కొన్ని సంవత్సరముల క్రితం నా సహపనివారితో కలిసి నేనొక సువార్త సేవకుల సదస్సులో పాల్గొనుటకు కూర్చునియున్నాను. అక్కడ మన విశ్వాసమును పంచుకొనుట సాక్ష్యమిచ్చుట మరియు సువార్తను ప్రకటించుట వంటి అంశాల మీద చర్చ కొనసాగుచున్నది. "ప్రాథమికముగా సువార్త సేవ దేవుని పనియైయున్నది. ఈ భూమండలమును రక్షించుట కొరకు పరలోకపు వనరులన్నింటిని దేవుడు నియమించియున్నాడు. తప్పిపోయిన ప్రజలను రక్షించాలనే గురి కలిగిన ఆయన సేవలో ఆయనతో కలిసి పనిచేయుటకు సంతోషముగా సహకరించుటయే మన విధియైయున్నది. ఈ విషయాన్ని నేను గ్రహించినప్పుడు నా భుజముల మీద నుండి ఒక గొప్ప భారము తొలగిపోయినట్లనిపించింది. తప్పిపోయిన ఒక లోకమును రక్షించే పని నాది కాదు. అది దేవుని పనియైయున్నది. దేవుడు తాను ఇంతకు మునుపే ప్రారంభించి చేయుచున్న ఆ పనిలో ఆయనకు నేను నా సహకారమును అందించుటయే నా బాధ్యతయైయున్నది.

సువార్త పరిచర్య దేవుని యొక్క పనియైయుందనే భావము లేఖనముల యందంతట వివరించబడినది. అదే విషయాన్ని సొలోమోను ఈ విధముగా చెప్పుచున్నాడు. "ఆయన శాశ్వత కాలమును నరుల హృదయమందుంచి యున్నాడు" (ప్రసంగి 3:11). ఈ లోకములోనికి జన్మించినపుడు ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వములో దేవుడు ఒక లోతైన శాశ్వతమైన కోరికను అనుగ్రహించెను. ఒకసారి అగస్టీను ఈ విధముగా చెప్పియున్నాడు. "ప్రభువా దేవా మేము నీ కొరకు సృష్టింపబడియున్నాము. నీలో మేము విశ్రాంతిని పొందు వరకు మా హృదయములలో నెమ్మదిని కనుగొనలేము. యోహాను సువార్తలో వ్రాయబడినట్లు నిజమైన వెలుగు ఉండెను. అది లోకములోనికి వచ్చును. ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది" (యోహాను 1:9). దేవుని కొరకు మనలో ఒక లోతైన కోరికను పుట్టించుటయే గాక, మనము ఆయన యొద్ద నేర్చుకొనుటకు తన పరిశుద్ధాత్మను పంపించెను.

సత్యమును నెరవేర్చాలనే ప్రతి కోరిక పాపమును ఒప్పుకోవాలనే కోరిక పరిశుద్ధాత్మ ద్వారానే మనలో పురికొల్పబడుచున్నది. మంచిని కలిగి యుండాలనే కోరిక, దయ కలిగియుండాలనే మనస్తత్వము మరియు నిస్వార్ధముగా మెలుగుట వంటి విషయాలను ముందుగానే పరిశుద్ధాత్మ మనలో ప్రేరేపించును. ఈ విషయములో మనకు పూర్తి అవగాహన ఉండకపోవచ్చును లేక మనము గ్రహించలేకపోవచ్చును. అయితే మనలను యేసు నొద్దకు ఆకర్షించుటకు మన జీవితములలో పరిశుద్ధాత్మ పని చేయుచున్నాడు (యోహాను 16:7-15). అన్నిటికన్నా మించి యేసు తానే స్వయముగా గొప్ప వరమైయున్నాడు.

పాపములో మానవ జాతి పూర్తిగా నిరీక్షణ లేని స్థితిలో ఉన్నప్పుడు శాశ్వత మరణమునకు పాత్రులని శిక్ష విధింపబడి యున్నపుడు ఆ పాపపు స్థితిని మార్చుటకు దేవుని యొక్క ప్రేమ ముందుగా చొరవు చూపినది. లూకా ఈ విధముగా వ్రాసియున్నాడు. "నశించిన దానిని

వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" (లూకా 19:10). ఇదే విషయమై అపొస్తలుడైన పౌలు వ్రాస్తూ "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8). మన రక్షణ విషయములో దేవుడే ముందుగా చొరవ తీసుకొని యున్నాడు. పరలోకపు మహిమను మరియు వైభవమును క్రీస్తు విడిచి పెట్టి పాపపు అంధకారములో ఉన్న ఈ లోకములోనికి విమోచన సువార్త పరిచర్య చేయు నిమిత్తము వచ్చెను. దేవునివైపు మనం ఒక చిన్న బిడ్డవలె తడబడుచు ఒక అడుగు వేయకముందే ఆయనే మనవైపు ఒక పెద్ద అంగవేసి చేరుకుంటాడు. మన జీవితాలను ఆయనకు సమర్పించుకొనకముందే తన మరణము ద్వారా మనకు రక్షణ అనుగ్రహించెను. మనము ఆయనకు శత్రువులమై యుండగా ఆయన మనకు మిత్రుడైయున్నాడు. మనమాయనవైపు వెన్ను చూపిస్తే, ఆయన తన ముఖమును మన వైపు త్రిప్పుకున్నాడు. ఆయన యెడల మనము ఏమాత్రము లక్ష్యముంచకపోయినను మనలను ఆయన మిక్కిలిగా లక్ష్యము చేయుచున్నాడు.

ఎంతో జాలి హృదయముతో తప్పిపోయిన తన గొఱ్ఱెలను వెదకే ఒక మంచి గొఱ్ఱెల కాపరిని గూర్చి లూకా 15లో చిత్రీకరింపబడియున్నది. తనకు కన్యాశుల్కంగా వచ్చిన వెండి నాణెమును పోగొట్టుకున్న స్త్రీ ఎంతో ఉద్వేగమునకు లోనై దాని కొరకు వెతుకుటకు ప్రారంభించిన విషయాన్ని చూస్తున్నాము. వృద్ధాప్యములో ఉన్న ఒక తండ్రి తనకు ఏమవుతుందో అని లెక్క చేయకుండా తప్పిపోయిన తన కుమారుని కలుసుకొనుటకు ఎదురు పరుగెత్తిన దృశ్యమును కూడా మనము చూస్తున్నాము. మనము ధ్యానించదగిన కొన్ని వాక్యములను ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసారు. "ఈ లోకమునకు పునాది వేయబడకమునుపే విమోచనమునకు సంబంధించిన ఒక గొప్ప ప్రణాళిక వేయబడెను. మానవుని విలువ పెట్టి కొనవలసిన ఆశ్చర్యకరమైన ఆ ప్రణాళికను అంగీకరించవలసి వచ్చినపుడు క్రీస్తు ఒంటరిగా లేడు. ఈ లోకము సృష్టింపబడకముందే పరలోకపు ఆలోచన సభలో తండ్రి మరియు కుమారుడు కలిసి ఒకవేళ మానవుడు దేవునికి అవిధేయుడైన యెడల తండ్రితో ఒకడుగా ఉన్న క్రీస్తు, అవిధేయుని స్థానమును స్వీకరించి, మానవుడు తన అవిధేయతను బట్టి న్యాయముగా అనుభవించవలసిన శిక్షను క్రీస్తు అనుభవించే విధముగా ఒక నిబంధనను చేసుకొనిరి" - ఎడ్వంటిస్టు రివ్యూ మరియు సబ్బాతు హెరాల్డు. నవంబరు 15, 1898.

దానిని గూర్చి ఒక నిమిషము పాటు ఆలోచించుడి. క్రీస్తు యొక్క సువార్త పరిచర్యలో శాశ్వతమైన ఆనందమును పొందు విధముగా ఆయనతో కలిసి, మరియు ఆయనతో సహకరించి పని చేయగలిగే గొప్ప ఆధిక్యత మరియు భక్తిపూర్వకమైన బాధ్యత ఉందని మనము గ్రహించవలసియున్నాము. ఈ త్రిమాసములోని పాఠముల ద్వారా ఈ విషయాలన్నింటిని గూర్చి అధ్యయనము చేయనైయున్నాము.

మార్కు ఫిన్లే గారు అమెరికాలోని కనెక్టికట్ ప్రాంతానికి చెందినవాడు. ఆయన అంతర్జాతీయముగా పేరు గాంచిన సువార్త సేవకుడు. 2005-2010 వరకు జనరల్ కాన్ఫరెన్సులో ఉపాధ్యక్షుడుగా పనిచేసాడు. పూర్తి కాల పరిచర్య నుండి పదవీవిరమణ చేసిన తరువాత జనరల్ కాన్ఫరెన్సులో అధ్యక్షునికి సహాయకారిగా పనిచేసెను. పాష్టరు ఫిన్లే గారు మరియు ఆయన సతీమణి ఎర్నెస్టయిన్‌కు ముగ్గురు పిల్లలు మరియు ఐదుగురు మనుమలు మరియు మనవరాండ్రు ఉన్నారు.